## అధ్యాయము 6

# మరలా ప్రారంభించుట

ఐగుప్తు దేశమునుండి ఇశ్రాయేలీయులు విడిపించబడుటకుగాను నిర్గమకాండము 6వ అధ్యాయము ఒక నూతనమైన ఆరంభమును గూర్చి ప్రస్తావిస్తుంది. ప్రజలను విముక్తులుగా చేయునట్లు ఫరోతో వారు మాటలాడుటకు చేసిన మొదటి ప్రయత్నములో, మోషే మరియు అహరోనులు వైఫల్యాన్నే ఎదుర్కొన్నారు. యెహోవా కొరకు ఒక పండుగను ఆచరించుటకు వారు అడిగిన అనుమతిని ఫరో నిరాకరించాడు మరియు ఇశ్రాయేలీయులకు మునుపటికంటే తమ జీవితాలను మరింత దుర్భరము చేసాడు (అధ్యాయము 5). వారు మోషేకు ఫిర్యాదు చేసినప్పుడు, వీరి ఫిర్యాదును మోషే దేవుని వద్దకు తీసుకొనివెళ్లాడు.

దీనికి స్పందనగా, తన కార్యములో తుదకు జయాన్ని పొందుతావు అని మోషేకు దేవుడు నిశ్చయత ఇచ్చాడు (6:1). అప్పుడు దేవుడు తన నామమును ఉద్ఘాటించాడు, “యెహోవా,” అని, మరియు అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు అనువారలతో ఆయన చేసిన నిబంధనను ప్రజలకు జ్ఞాపకము చేయవలసినదిగా దేవుడు మోషేతో చెప్పాడు. తన నిబంధనను బట్టే, హెబ్రీ బానిసల యొక్క ఆర్తనాదాలను దేవుడు విన్నాడు. ఆయన వారిని విడిపిస్తాడు, తనకు ప్రజలుగా చేసుకుంటాడు, మరియు వారిని కనాను దేశమునకు నడిపిస్తాడు (6:2-8). కాని, ఇశ్రాయేలీయులు మోషే చెప్తున్న మాటల ద్వారా ఆదరింపబడలేనంతగా వారు నిరుత్సాహములో ఉన్నారు (6:9). విముఖునిగా ఉన్న మోషేను దేవుడు ఇశ్రాయేలీయుల విడుదల నిమిత్తము ఫరో వద్దకు మరలా వెళ్లవలసినదిగా ఆజ్ఞాపించాడు (6:10-13).

ఈ సమయములోనే, ఈ నివేదిక ఒకింత ఆగి లేవీయకాండముయుల యొక్క వంశావళిని ఇస్తుంది, అంటే మోషే మరియు అహరోను అనువారల కుటుంబ వంశావళిని ఇస్తుంది (6:14-27). తరువాత, ప్రజలను విడిపించుటకు దేవుడు మోషేను పిలిచాడు అని వాక్యము చెప్తుంది. అయినప్పటికీ, తాను మాట మాంద్యము కలవాడనని చెప్తూ ఈ కార్యము నుండి రాజీనామా చేయుటకు మోషే మరలా ప్రయత్నించాడు (6:28-30). ఈ వ్యతిరేకానికి దేవుని యొక్క స్పందన 7వ అధ్యాయములో చూడగలం.

## దేవుని స్పందన: ఆయన నామము ప్రత్యక్షపరచబడింది మరియు ఆయన వాగ్దానము పునరుద్ఘాటించబడింది (6:1-8)

**[1]అందుకు యెహోవా - ఫరోకు నేను చేయబోవుచున్నదానిని నీవు నిశ్చయముగా చూచెదవు; బలమైన హస్తముచేత అతడు వారిని పోనిచ్చును, బలమైన హస్తము చేత అతడు తన దేశములోనుండి వారిని తోలివేయునని మోషేతో అనెను. [2]మరియు దేవుడు మోషేతో ఇట్లనెను - నేనే యెహోవాను; [3]నేను సర్వశక్తిగల దేవుడను పేరున అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ప్రత్యక్షమైతిని కాని, యెహోవా అను నా నామమున నేను వారికి తెలియబడలేదు. [4]మరియు వారు పరవాసము చేసిన దేశమగు కనానుదేశమును వారికిచ్చుటకు నా నిబంధనను వారితో స్థిరపరచితిని. [5]ఐగుప్తీయులు దాసత్వమునకు లోపరచియున్న ఇశ్రాయేలీయుల మూలుగును విని నా నిబంధనను జ్ఞాపకము చేసికొని యున్నాను. [6]కాబట్టి నీవు ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పుము - నేనే యెహోవాను; నేను ఐగుప్తీయులు మోయించు బరువుల క్రింద నుండి మిమ్మును విడిపించి, నా బాహువు చాపి గొప్ప తీర్పులుతీర్చి మిమ్మును విడిపించి, [7]మిమ్మును నాకు ప్రజలగా చేర్చుకొని మీకుదేవుడనై యుందును. అప్పుడు ఐగుప్తీయుల బరువు క్రిందనుండి మిమ్మును వెలుపలికి రప్పించిన మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందురు. [8]నేను అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఇచ్చెదనని చెయ్యి యెత్తి ప్రమాణముచేసిన దేశములోనికి మిమ్మును రప్పించి దాని మీకు స్వాస్థ్యముగా ఇచ్చెదను; నేను యెహోవానని చెప్పుమనగా.**

**వచనము 1.** 5:22లో మోషే సంధించిన "నీవేల ఈ ప్రజలకు కీడు చేసితివి?"; "నన్నేల పంపితివి?" అను ప్రశ్నలకు దేవుడు బదులు ఇస్తున్నాడు. దేవుని జవాబు, నిజముగా చూచినట్లయితే, "ఆగు! కథ ఇంతటితో ముగియలేదు, ఆఖరులో నేను ఇశ్రాయేలును విమోచిస్తాను, మరియు నేను ఫరోకు ఏమి చేస్తానో నీయంతట నీవే పరిశీలిస్తావు" అని. మోషే చేసిన మొదటి ప్రయత్నమును ఫరో అడ్డగించునట్లు దేవుడు చేయుటకుగల కారణము ఏమనగా దేవుడు జయిస్తున్నప్పుడు, **బలవంతముతోనే ఫరో** [ప్రజలను] **వెళ్లనిస్తున్నాడు** అని ప్రత్యక్షముగా తెలిసిపోతుంది. ఈ సంఘటన తట్టు సమీక్షించేవారు "ఫరో జాలిగల రాజు కాడా? ఆయన మన యందు జాలిపడి మనము ఐగుప్తు విడుచులాగున మనలను అనుమతించాడు" అని చెప్పలేరు. మోషే యొక్క వినతులను ఫరో ఎంతైతే తిరస్కరిస్తాడో, అంత ఎక్కువగా ఫరో ఆధీనములో నుండి ఇశ్రాయేలు ఆఖరుగా తప్పింపబడినప్పుడు దేవుడు మహిమను పొందుతాడు.

1 వచనములోని హెబ్రీ పదకేళిని పరిశీలిస్తే NRSV అనువాదములో మరింత అక్షరార్థముగా కనబడుతుంది: "బలమైన హస్తము చేత ఆయన వారిని పోనిస్తాడు; బలమైన హస్తము చేత ఆయన వారిని తన దేశములోనుండి తోలివేస్తాడు." దేవుడు, "బలమైన హస్తము"ను ప్రయోగించి, ఇశ్రాయేలును విడిపించులాగున ఫరోను బలవంతము చేస్తాడు. దీనికి బదులుగా ఫరో, "బలమైన హస్తముతో"

ఇశ్రాయేలీయులను బయటకు తోలివేస్తాడు.

**వచనములు 2, 3. దేవుడు** (אֱלֹהִים, *'Elohim*) మరలా తనను తాను **యెహోవా**గా లేదా "ప్రభువు"గా (3:14, 15పైగల వ్యాఖ్యలను చూడండి) గుర్తించుకున్నాడు. పితరులు ఆయనను **సర్వశక్తిగల దేవునిగా** మాత్రమే ఎరుగుదురు (אֵל שַׁדָּי, *'El Shadday*; ఆది. 17:1; 28:3; 35:11; 48:3 చూడండి) అనియు, **యెహోవా** అను తన **నామమున** ఆయన వారికి ఎన్నడు ప్రత్యక్షమవ్వలేదు అనియు దేవుడు చెప్పాడు. లేఖనములను విశదపరచు విశదకునికి వచ్చే సమస్య ఏమంటే "ప్రభువు" లేదా "యెహోవా" (יהוה, *YHWH*) అనే పదాలు ఆదికాండములో అనేక చోట్ల వాడబడ్డాయి. తరచూ, పితరులు ఈ పేరునే దేవునికి కూడా ప్రయోగించారు. ఇదిలా ఉండగా, **అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు**లకు "ప్రభువు"గా లేదా "యెహోవా"గా ఆయన తెలియదు అని దేవుడు ఎలా చెప్పగలడు?

లోపభూయిష్టమైన లిఖితరూపకమైన పరికల్పనము (false Documentary Hypothesis) పై ఆధారపడిన ఒక ఆలోచన ప్రకారము పంచగ్రంథములు రూపించబడుటకు నాలుగు ప్రాచీనమైన మూలాలు ఒకటిగా చేర్చబడ్డాయి అని తెలుస్తుంది. (ఈ పరికల్పనపై అధిక సమాచారము కొరకు, చూడండి *అనుబంధం: నిర్గమకాండము యొక్క రచయిత*). ఆరోపించబడిన ఈ మూలాలలో ఒకదాని ప్రకారముగా ("E" అనే దస్తావేజు), అబ్రాహాము యొక్క సంతానమువారు దేవునికి "యెహోవా" అనే పేరును మోషే కాలమువరకు కూడా ప్రయోగించలేదు.[1] ఇంకా, ఈ ఆలోచన ప్రకారము, "మోషే ఐగుప్తునుండి పారిపోయినప్పుడు ఆయన తనంతట తానే చేరిన ఒక గోత్రము యొక్క దేవుడు" కలిగియున్న పేరే ఈ "యెహోవా" అనే పేరు.[2] ఈ విధంగా, మోషే కాలములో, "యెహోవా" అనే పేరు, అంటే కేనీయుల దేవుని యొక్క పేరు, తమ పితరులు ఆరాధించిన దేవునితో జతకట్టబడింది అని ఈ మూలము తెలుపుతుంది.

ఈ వాక్యభాగము ఒక్క అత్యంత ఆమోదయోగ్యమైన వివరణ ఏమనగా "యెహోవా" అనే పేరు యొక్క ప్రాముఖ్యత పితరులకు అంతగా తెలియదు. ప్రాచీన కాలములలో, ఒకని పేరు ఆ వ్యక్తి యొక్క గుర్తింపును సూచించేదిగా కంటే ఎక్కువగా ఏమి గుర్తించబడేది కాదు. ఒకని గుణము, స్థలము, లేదా సదరు పేరును కలిగియున్న వ్యక్తి యొక్క పనిని సూచించునట్లుగా పేరులకు ప్రాముఖ్యమైన అర్థములు కలుపబడేవి. కాబట్టి, "యెహోవా" అనే పేరు మొదటి నుండి దేవుని యొక్క పేరుగానే పరిగణింపబడినప్పటికి, యెహోవా తన ప్రజలను విడిపించి వారితో ఒక నిబంధన అనుబంధమును స్థిరపరచుకొనినంతవరకు ఆ పేరు యొక్క నిబంధనా ప్రాముఖ్యత అంతటి స్పష్టముగా తెలిసినది కానిదిగా ఉంది.

పేరు క్రొత్తదేమీ కాకపోయినప్పటికీ నిర్గమము ఒక క్రొత్తదైన అర్థాన్ని అది పొందుకుంది, ఎందుకంటే తన ప్రజలైన ఇశ్రాయేలుతో యెహోవా ఒక నూతనమైన సంబంధములోనికి ప్రవేశించాడు. Ronald F. Youngblood గమనిస్తూ, "ఆ పేరునకున్న మహోన్నతమైన అర్థమును మరియు అన్వయింపును పితరుల యొక్క సంతానము వారు మోషే యొక్క కాలమువరకు కూడా తెలిసికొనలేకుండా ఉన్నారు"

అన్నాడు.[3] "యెహోవా" అనేది కేవలము దేవునికి ఒక విశిష్టమైన వ్యక్తిగత పేరు మాత్రమే కాదు, కాని దేవునికి ఉన్న ఒక "సంబంధసహితమైన" పేరు. మానవజాతితో దేవుడు తన సంబంధమును ఏర్పరచుకున్నప్పుడు దేవుడు ప్రయోగించిన పేరు ఈ "యెహోవా" అనే పేరు.

నిర్గమకాండము ప్రకారము, "యెహోవా" అను పేరున దేవుని "తెలుసుకొనుట" అంటే ఇశ్రాయేలు యొక్క దేవుని "యెహోవా" అను పేరు కలిగిన ఒక దేవునిగా మాత్రమే గుర్తించుట కాదు. మెట్టుకు, ఐగుప్తీయులు మరియు ఇశ్రాయేలీయులు ఇరువురు కూడా ఇశ్రాయేలు యొక్క దేవుని పేరును ఎరిగినవారే. తెగుళ్లను పంపుటలో ఉన్న ఒక ఉద్దేశం ఏమంటే ఈ దేవుని ఐగుప్తీయులు "తెలుసుకొను"నట్లు చేయుటకు. ఉదాహరణకు, 7:17లో, "నేను యెహోవానని దీనిబట్టి నీవు తెలిసికొందువని యెహోవా చెప్పుచున్నాడు. ఇదిగో నా చేతిలోనున్న ఈ కఱ్ఱతో నేను ఏటినీటిని కొట్టుదును అది రక్తముగా మార్చబడును" అని మోషే అంటాడు. 10:2లో ఇశ్రాయేలీయుల మధ్య తన సూచకక్రియలను దేవుడు ఎందుకు చేసాడంటే "నేనే యెహోవానని మీరు తెలిసికొనునట్లు"గా చేసాడు. ఈ రెండు సందర్భములలో దేవుడు "మీరు నన్ను దేవునిగా నమ్మునట్లు నేను ఈ సూచకక్రియలను చేస్తున్నాను" అని చెప్పలేదు. కాబట్టి, యెహోవా ఉన్నాడని వారు తెలుసుకోవలని, వారు ఆయనను విశ్వసించాలని, లేదా సరైన పేరుతో వారు ఆయనను గుర్తించాలని దేవుడు అనుకోలేదు. కాని, ఆయన అసలు ఎవరు, ఆయన ఎలా ఉంటాడు, మరియు ఆయన ఏమేమి చేయగలడు అనే విషయాలు వారు తెలుసుకోవాలని ఆయన అనుకున్నాడు - దీని ద్వారా ఆయనతో ఒక సంబంధమును ఆరంభించవచ్చు లేదా కొనసాగించవచ్చు.

**వచనములు 4, 5.** ఇశ్రాయేలీయులను విడిపించుటలో ఆయనకు రెండు ఉద్దేశములు ఉన్నాయని దేవుడు చెప్పాడు. మొదటిగా, ఆయన అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబులతో ఒక **నిబంధన**ను చేసాడు. తన యొక్క సంతానము వారు లెక్కకు మించినవారిగా అవుతారు అని మాత్రమే దేవుడు అబ్రాహాముతో వాగ్దానము చేయలేదు, కాని వారు బానిసత్వములో నుండి విడిపింపబడి కనాను దేశమును స్వతంత్రించుకుంటారు అని కూడా వాగ్దానము చేసాడు (ఆది. 12:7; 15:12-16, 18; 17:8). ఈ వాగ్దానమే ఇస్సాకు మరియు యాకోబులతో కూడా పునరుద్ఘాటించబడింది (ఆది. 24:7; 28:4, 13; 48:4; 50:24).

రెండవదిగా, దేవుడు [వారి యొక్క] **మూలుగును విన్నాడు** (2:23-25 చూడండి) మరియు [ఆ యొక్క] **నిబంధనను జ్ఞాపకము** చేసుకున్నాడు. దేవుడు "జ్ఞాపకము" చేసుకున్నాడు అంటే దేవుడు మర్చిపోతాడు అని మాత్రము కాదు. కాని, మునుపు బయలుపరచిన ఉద్దేశములను అనుసరించి జ్ఞాపకము ఉంచుకున్నవారిని ఆశీర్వదించుటకుగాను దేవుడు కృతనిశ్చయతతో ఉన్నాడు అని దీని అర్థము.

**వచనము 6.** తన ఆలోచనలను గురించి ప్రజలతో మాట్లాడుతూ తన సందేశము ప్రారంభములో **నేనే యెహోవాను** అనే పదాలను ప్రయోగించమని దేవుడు మోషేతో చెప్పాడు, ఈ మాటలు నిర్గమకాండములోను అలాగే పంచ గ్రంథములన్నిటిలోను ప్రయోగించబడ్డాయి. ఈ మాటను మనము కనుగొను ప్రతి సందర్భములో, ఒక ఆజ్ఞకు,

ఒక వాగ్దానమునకు, లేదా ఒక హెచ్చరికకు ఈ మాటలు ఆధారముగా ఉన్నాయి. దేవుడైన యెహోవా - అంటే ఆ పేరుతో అంటుపెట్టబడియున్న అన్ని అర్థములతో - ఇశ్రాయేలు చేయవలసిన కార్యము కొంత ఉంది, వారు ఆధారపడవలసిన ఒక వాగ్దానము ఉంది, లేదా వారు ఆందోళన చెందవలసిన ఒక హెచ్చరిక కూడా ఉంది. “యెహోవా” అను పేరులో దేవుని స్వభావముంది. ఆయన ఏమైయున్నాడో యెహోవా అయి ఉన్నాడు గనుక, ప్రజలు వ్యవహరించవలసిన ఒక నిర్దిష్టమైన విధానం ఉంది, వారు ఆదరించబడుటకు లేదా హెచ్చరించబడుటకు ఒక కారణము కూడా ఉంది. “యెహోవా” అనే పేరు దేవుని యొక్క గుణమునకు లేదా వ్యక్తిత్వమునకు సమానమైనదిగా ఉంది; దేవుని “యెహోవా”గా తెలుసుకోవడం అంటే అసలు దేవుడు ఏమైయున్నాడో తెలుసుకోవడమే! వారు ఆయనను ఎరుగులాగున, దేవుడు వారిని ఐగుప్తు నుండి **రప్పించాలని** అనుకున్నాడు, వారి **బరువులను** తీసివేయాలని అనుకున్నాడు, **బానిసత్వము** నుండి వారిని **విడిపించాలని** అనుకున్నాడు మరియు **గొప్ప తీర్పులుతీర్చి** వారిని **విడిపించాలని** అనుకున్నాడు.

**వచనము 7.** తమ విమోచనకు అసలైన కారణము ఎవరు అనేది ప్రజలు తప్పక తెలుసుకోవాలనే ఉద్దేశముతోనే తన పేరును ప్రజలకు ప్రకటించవలసినదిగా దేవుడు మోషేను కోరాడు. ఆయన వారిని తన సొంత **ప్రజలుగా** తీసుకుంటాడు, మరియు ఆయన [వారికి] **దేవుడు**గా ఉంటాడు. ఆయన, **అప్పుడు ఐగుప్తీయుల బరువు క్రిందనుండి మిమ్మును వెలుపలికి రప్పించిన మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందురు** అని అంటున్నాడు. ఆదరణకరమైన ఈ మాటలు సీనాయి పర్వతము వద్ద దేవుడు ఇశ్రాయేలుతో చేయబోవుచున్న నిబంధనకు ప్రతిబింబముగా ఉన్నాయి (19:3-6 చూడండి). ఏమైనను, వారి చరిత్రలో ఈ సమయములో, వారు దేవుని గూర్చి నేర్చుకొనవలసినది చాలా ఉండినది. దేవుని యొక్క ప్రకటన వారిలో కలిగించవలసినంత నిశ్చయతను కలిగించలేదేమో.

**వచనము 8.** దేవుడు **అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబులతో** వాగ్దానము చేసిన **దేశము**లోనికి వారిని నడిపిస్తాడు (6:4, 5పైగల వ్యాఖ్యలను చూడండి). ఈ సమయము మొదలుకొని వారు కనాను దేశమునకు ప్రవేశించునంత వరకుగల ఇశ్రాయేలీయుల అనుభవాలను వచనములు 6 నుండి 8 మనకు తెలుపుతున్నాయి: (1) దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విడిపిస్తాడు (నిర్గమ. 1-18); (2) దేవుడు ఇశ్రాయేలును తనకుప్రజలుగా చేసుకున్నాడు (నిర్గమ. 19-లేవీయ.); (3) దేవుడు ఇశ్రాయేలునకు ఒక దేశమును ఇస్తున్నాడు (సంఖ్యా. - యెహో.).

## ప్రజలు వినుటకు నిరాకరించుట (6:9)

**9మోషే ఇశ్రాయేలీయులతో ఆలాగు చెప్పెను. అయితే వారు మనోవ్యాకులమునుబట్టియు కఠిన దాసత్వమును బట్టియు మోషే మాట వినరైరి.**

**వచనము 9. మోషే** దేవుని సందేశమును ప్రజల యొద్దకు తీసుకొనివెళ్లాడు.

అయితే, దేవుడిచ్చిన నూతన వాక్కును బట్టి సంతోషించుటకు మరియు ఆయన ఇచ్చిన నిశ్చయతను హత్తుకొనుటకు బదులు, ప్రజలు తమ **మనోవ్యాకులములో** నివసించిరి. ఫరో ఇచ్చిన **కఠిన దాసత్వము** ద్వారా వారి ఆత్మలు కృశించాయి. వారి పని భారమును పెంచుట ద్వారా ఫరో యొక్క ధ్యేయం నెరవేరింది (5:9). ఇశ్రాయేలు దేవునితో ఫరో చేస్తున్న పోరాటంలో, అతడు గెలుపొందుతున్నాడు అన్నట్లు అనిపించిది.

## మోషేకు దేవుని యొక్క నూతన పిలుపు (6:10-13)

**[10-11]మరియు యెహోవా మోషేతో - నీవు లోపలికి వెళ్లి, ఐగుప్తు రాజైన ఫరోతో - ఇశ్రాయేలీయులను తన దేశములోనుండి వెలుపలికి పోనియ్యవలెనని అతనితో చెప్పుమనెను. [12]అప్పుడు మోషే - చిత్తగించుము, ఇశ్రాయేలీయులే నా మాట వినలేదు; మాటమాంద్యము గలవాడనగు నా మాట ఫరో యెట్లు వినునని యెహోవా సన్నిధిని పలికెను. [13]మరియు యెహోవా మోషే అహరోనులతోనిట్లనెను - ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశములో నుండి తాము వెలుపలికి రప్పించుటకై ఇశ్రాయేలీయుల యొద్దకును ఫరో యొద్దకును వెళ్లవలెనని వారి కాజ్ఞాపించెను.**

**వచనములు 10-13.** తన ప్రజలు ఐగుప్తును విడచి వెళ్లునట్లు రాజు ఎదుటకు మరలా వెళ్లమని దేవుడు తన సేవకుడైన **మోషేకు** ఆజ్ఞ ఇచ్చాడు (చూడండి 5:1). ఇశ్రాయేలు ప్రజలు మాత్రమే నిరుత్సాహపడలేదు; మోషే కూడా నిరుత్సాహమునకు గురైయ్యాడు. మండుచున్న పొద యొద్ద అతడు దేవునితో చేసిన సంభాషణను మరచిపోయినట్లు అనిపించింది. అతడు మునుపు చెప్పిన సాకులు మరలా చెప్పనారంభించాడు (4:10), కాని ఈ సారి వాటిని సమర్థించుటకు రుజువులు కూడా ఇచ్చాడు: “నా ప్రజలు కూడా నా మాట వినుట లేదు. అయితే, నా మాటను ఫరో ఎలా వింటాడు? నాకు ప్రోత్సాహకరముగా మాట్లాడుట రాదు అని నీకు చెప్పను కదా!” మోషేకు మరియు అహరోనుకు తాను ఇచ్చిన ఆజ్ఞను మరలా పునరావృతం చేయుట ద్వారా దేవుడు ప్రత్యుత్తరము ఇస్తూ, **ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశములో నుండి తాము వెలుపలికి రప్పించుటకై** తాను వారిని పిలిచానని చెప్పాడు.

## మోషే మరియు అహరోనుల వంశావళి (6:14-27)


**[14]వారి పితరుల కుటుంబముల మూలపురుషులు ఎవరనగా, ఇశ్రాయేలు జ్యేష్ఠ కుమారుడైన రూబేను కుమారులు హనోకు పల్లు హెస్రోను కర్మీ; వీరు రూబేను కుటుంబములు. [15]షిమ్యోను కుమారులు యెమూయేలు యామీను ఓహదు యాకీను సోహరు కనాను స్త్రీకి కుమారుడైన షావూలు; వీరు షిమ్యోను కుటుంబములు. [16]లేవీయకాండము కుమారుల పేరులు వారి వారి వంశావళుల చొప్పున ఏవేవనగా, గెర్షోను కహాతు మెరారి. లేవీయకాండము నూట ముప్పది యేడేండ్లు బ్రదికెను. [17]గెర్షోను కుమారులు వారి వారి వంశావళుల చొప్పున లిబ్నీ షిమీ. [18]కహాతు కుమారులు**

**అమ్రాము ఇస్హారు హెబ్రోను ఉజ్జీయేలు. కహాతు నూట ముప్పది మూడేండ్లు బ్రదికెను.**
**[19]మెరారి కుమారులు మహలి మూషి; వీరు తమ తమ వంశావళుల చొప్పున లేవీయకాండము కుటుంబములు.**
**[20]అమ్రాము తన మేనత్తయైన యోకెబెదును పెండ్లి చేసికొనెను; ఆమె అతనికి అహరోనును మోషేను కనెను. అమ్రాము నూట ముప్పది యేడేండ్లు బ్రదికెను.**
**[21]ఇస్హారు కుమారులు కోరహు నెపెగు జిఖ్రీ**
**[22]ఉజ్జీయేలు కుమారులు మిషాయేలు ఎల్సాఫాను సిత్రీ.**
**[23]అహరోను అమ్మీనాదాబు కుమార్తెయు నయస్సోను సహోదరియునైన ఎలీషెబను పెండ్లిచేసికొనెను. ఆమె అతనికి నాదాబును అబీహును ఎలియాజరును ఈతామారును కనెను.**
**[24]కోరహు కుమారులు అస్సీరు ఎల్కానా అబీయాసాపు; వీరు కోరహీయుల కుటుంబములు.**
**[25]అహరోను కుమారుడైన ఎలియాజరు పూతీయేలు కుమార్తెలలో ఒకతెను పెండ్లిచేసికొనెను. ఆమె అతనికి ఫీనెహాసును కనెను; వీరు తమ తమ కుటుంబముల చొప్పున లేవీయకాండముయుల పితరుల మూలపురుషులు.**
**[26]ఇశ్రాయేలీయులను వారి సేనల చొప్పున ఐగుప్తుదేశములోనుండి వెలుపలికి రప్పించుడని యెహోవా ఆజ్ఞాపించిన అహరోను మోషేలు వీరు.**
**[27]ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి వెలుపలికి రప్పించవలెనని ఐగుప్తు రాజైన ఫరోతో మాటలాడినవారు వీరు; ఆ మోషే అహరోనులు వీరే.**

ఆదికాండములోని వంశావళుల యొక్క పని, దేవుడు లోకమును ఆశీర్వదించుటకు ఉపయోగించుకున్న సంతతిపై దృష్టి ఉంచుటకు, కొంత వరకు, మానవజాతి యొక్క క్రమమును అబ్రాహాము వరకు చూపించుట మరియు, తరువాత ఆ వరుసను అబ్రాహాము నుండి యాకోబు వరకు చూపుట. నిర్గమకాండములో, ఒక వంశావళి (ఒక జాతి) ముందుగానే పరిచయం చేయబడింది: ". . . పేరులు ఏవనగా . . ." (1:1-5). ఆ వాక్యభాగము ఇశ్రాయేలు గోత్రములకు పెద్దలైన వారి వైపుకు మన దృష్టిని ఆకర్షిస్తుంది. "విమోచించబడిన ప్రజలు ఎవరు?" అను ప్రశ్నకు ఇది జవాబిస్తుంది. "యాకోబు కుమారుల నుండి పుట్టినవారు" అనునది దీని జవాబు. 6వ అధ్యాయములో ఉన్న వంశావళి ఆదికాండములో ఉన్న వంశావళుల వంటి పనినే చేస్తుంది. 1వ అధ్యాయములో ఇవ్వబడిన ప్రజల సంతతిలో నుండి, ఎవరు ఇశ్రాయేలును విమోచించారు? 6వ అధ్యాయం దీనికి జవాబును ఇస్తుంది: ఇశ్రాయేలును విమోచించిన వారు లేవీయకాండము గోత్రమునకు చెందిన ఇద్దరు పురుషులైన మోషే మరియు అహరోను.

వంశావళిని పరిశీలన చేయగా తలత్తే ఒక ప్రశ్న ఏమనగా: ఐగుప్తు నుండి ఇశ్రాయేలు యొక్క విమోచనను గూర్చి మాట్లాడుతున్న కథనము మధ్యలో, ఆ కథనము యొక్క ఉరవడికి అంతరాయం కలిగించుటకు నిర్గమకాండ రచయిత వంశావళిని ఎందుకు జతపరచాడు? కథ యొక్క రెండు భాగముల మధ్యలో వంశావళి చేర్చబడినది. ప్రజలను వెళ్లనిమ్ము అని అడుగుతూ మోషే ఫరో యొద్దకు వెళ్లిన మొదటి ప్రయత్నం 4:27-6:12లో ఉంది. ఫరో జయము పొందుట ద్వారా అది ఒక విఫలయత్నమైయ్యింది, కాని దేవుడు మాత్రం మోషే మరియు అహరోనులు ఇశ్రాయేలును విమోచించాలని అప్పటికీ కోరుతున్నాడు (6:10-13). రెండవ భాగంలో,

మోషే మరలా ప్రారంభించాడు కాబట్టి, రచయిత అప్పటి వరకు జరిగిన సంగతులను జ్ఞాపకం చేస్తున్నాడు. ఈ సారి, మోషే సఫలమయ్యాడు (6:28-12:51).[4]



6వ అధ్యాయములోని వంశావళి యాజక వంశము కావలసిన ఇశ్రాయేలీయుల మీద దృష్టి పెడుతుంది. లేవీయకాండము యాజక గోత్రమునకు తండ్రి గనుక, వంశావళిలో ఆయన పేరు ఉంది. అహరోను మొదటి ప్రధాన యాజకుడు గనుక, వంశావళి మోషేకు బదులుగా అతనిపైన అతని కుటుంబముపైన దృష్టిపెడుతుంది. అహరోను తరువాత, అహరోను స్థానములో ప్రధాన యాజకుడైన ఎలియాజరుపైన దృష్టి ఉంది. చివరిగా, ఫినెహాసు తరువాత తరంలో ప్రస్తావించబడ్డాడు, ఎందుకంటే దేవుడు అతనికి అతని సంతతి వారికి తరువాత "నిత్యమైన యాజక నిబంధన"ను ఇచ్చాడు (సంఖ్యా. 25:13).

కొందరు వ్యాఖ్యానకర్తలు దావా చేయునట్లు, ఈ వాక్యభాగము అహరోను మరియు అతని సంతతివారి యొక్క యాజక బాధ్యతను వక్కాణిస్తుంది అని చెప్పుట యొక్క అర్థము, అది ఇశ్రాయేలు చరిత్రలో తరువాత "P" పత్రముగా గుర్తించబడినదాని యొక్క రచయిత(లు) దానిని వ్రాసారనుట కాదు, ఎందుకంటే ఏ కుటుంబము యాజక బాధ్యతను నిర్వహించాలి అనుటను గూర్చి సందేహం ఉండేది.[5] ఈ పుస్తకము వ్రాయబడినప్పుడు కూడా, అరణ్యములో జీవించిన సమయములో, అహరోను యాజకత్వము యొక్క ప్రాముఖ్యతను ప్రజలు గ్రహించవలసియుంది (సంఖ్యా. 16; 17 చూడండి).

**వచనములు 14-16.** స్పష్టంగా, ఈ వంశావళి యాకోబు కుమారులందరి యొక్క సంపూర్ణ పట్టిక కాదు. యాకోబు యొక్క జ్యేష్ఠ కుమారుడైన **రూబేను కుమారుల** యొక్క పేర్లు, మరియు రెండవ కుమారుడైన **షిమ్యోను కుమారుల** పేర్లు రచయిత ఇస్తున్నాడు. తరువాత యాకోబు యొక్క మూడవ కుమారుడైన **లేవీయకాండము కుమారుల** పేర్లు ఆయన ఇస్తున్నాడు. (ఈ పట్టికలో ఉన్న పేర్లు ఆది. 46:9-11లో ఇవ్వబడిన పేర్లను పోలియున్నాయి.) తరువాత లేవీయకాండము కుటుంబము వారి పేర్లు ఇస్తూ రచయిత కొనసాగిస్తున్నాడు. యాకోబు యొక్క ఇతర కుమారులను గూర్చి ఆయన ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కాబట్టి, నిర్గమకాండములోని వంశావళి ఎంపికలతో కూడినది, మరియు లేవీయకాండము కుటుంబము మీద, ముఖ్యముగా మోషే మరియు అహరోను కుటుంబముల మీద ఎక్కువ దృష్టి పెడుతుంది. దేవుని ప్రజలకు నాయకులుగా ఉన్న ఈ పురుషులు యాకోబు కుమారుడైన లేవీయకాండము వంశమునకు చెందినవారని మన పాఠకులకు జ్ఞాపకం చేయుట ముఖ్యము. నేటి తరము కన్నా ఆ తరములో ఒక వ్యక్తి యొక్క వంశమును తెలుసుకొనుట చాలా ప్రాముఖ్యమైన విషయంగా ఉండేది.

**వచనములు 17-19.** 16వ వచనములో గుర్తుచేయబడిన ముగ్గురు లేవీయకాండము కుమారులు వారి సంతతివారితో సహా ఇక్కడ పరిచయం చేయబడ్డారు. ఈ పురుషుల పేర్లు **గెర్షోను**, **కహాతు**, మరియు **మెరారి**. ఈ పురుషుల యొక్క సంతతివారందరు **లేవీయకాండముయులుగా** పరిగణించబడినప్పటికీ, కహాతు (అహరోను మరియు అమ్రాము ద్వారా) వారసులు మాత్రమే ప్రత్యక్ష గుడారము యొద్ద యాజకులుగా ఉండగలరు. కాబట్టి వంశావళి కహాతు సంతతివారిపై దృష్టి ఉంచుతుంది: **అమ్రాము మరియు ఇస్హారు మరియు హెబ్రోను మరియు ఉజ్జీయేలు.**

**వచనము 20.** ఇంతకు ముందు లేవీయకాండము వారసులుగా పరిచయం చేయబడినప్పటికీ (2:1), మోషే యొక్క తల్లిదండ్రులు ఇక్కడ మొదటి సారిగా గుర్తించబడ్డారు: అతని తండ్రి **అమ్రాము** మరియు అతని తల్లి **యోకెబెదు**. అమ్రాము **తన తండ్రి సోదరిని**, అనగా తన మేనత్తను వివాహం చేసుకున్నాడు. తరువాత, ధర్మశాస్త్రములో ఒక పురుషుడు మరియు అతని మేనత్త మధ్య వివాహము నిషేధించబడినది (లేవీయ. 18:12). యోకెబెదు ఇద్దరు కుమారులకు జన్మనిచ్చింది, **అహరోను మరియు మోషే**. వారి సహోదరియైన మిర్యామును (15:20) గూర్చి వంశావళిలో ప్రస్తావించలేదు.

ఈ వంశావళిని పరిశీలించగా ఎదురైయ్యే ఒక ప్రశ్న దానిలో ఉన్న సంఖ్యలకు సంబంధించినది. ఒక విధంగా, కేవలం రెండు తరములు మాత్రమే లేవీయకాండము మరియు మోషేను వేరుచేస్తాయి. లేవీయకాండము కహాతుకు తండ్రి; కహాతు, అమ్రాముకు; అమ్రాము, అహరోను మరియు మోషేలకు తండ్రి. కాబట్టి, లేవీయకాండము మోషేకు ముత్తాత - “కుమారుడు” అను పదము ఈ సందర్భంలో అక్షరార్థంగా అనువదించబడింది అని అనుకుంటే. పైపైగా ఆలోచిస్తే, నాలుగు తరాలలోనే (ఆది. 15:16 చూడండి) 430 సంవత్సరాలు (12:40) ఎలా గడచాయి మరియు యాకోబుతో కలసి ఇశ్రాయేలు ఐగుప్తుకు ప్రవేశించినప్పుడు ఉన్న డెబ్బై మంది ప్రజలు మోషేతో కలసి బయటకు వెళ్లిన ఇరవై లక్షల మందిగా ఎలా ఎదిగారు అని గ్రహించుట కష్టం.

అంతేగాక, లేవీయకాండము 137 సంవత్సరాలు (6:16), కహాతు 133 సంవత్సరాలు (6:18), మరియు అమ్రాము 137 సంవత్సరాలు (6:20) బ్రదికెనని వాక్యం చెబుతుంది. ఈ ముగ్గురు పురుషులు జీవించిన మొత్తం సంవత్సరాలు 407, మరియు ఇది ఇశ్రాయేలు ఐగుప్తులో గడిపిన కాలమునకు దగ్గరగా ఉంది. అయితే, లేవీయకాండము ఇశ్రాయేలు ఐగుప్తుకు వెళ్లినప్పుడు ముసలివానిగా ఉన్నాడు, మరియు కహాతు కూడా కనాను నుండి ఐగుప్తుకు వెళ్లాడు (ఆది. 46:6, 7, 11). కుమారులు మరియు వారి తండ్రుల యొక్క జీవితాలు కలిసి ఉన్నాయి కాబట్టి, అక్షరార్థంగా పరిగణిస్తే, ఐగుప్తులో జీవించిన కాల వ్యవధిని నిర్ధారించుటకు వాటిని జోడించుట సరిపోదు. నాలుగు తరములు అంటే ఒక వంద సంవత్సరాలు, లేక, అత్యధికంగా రెండు వందల సంవత్సరాలు ఉంటుంది, నాలుగు వందల సంవత్సరాలు కాలేదు.

ఇక్కడ లేక ఆదికాండములో కూడా వంశావళిలో ఉన్న సంఖ్యలను అక్షరార్థంగా తీసుకొనకూడాదని Umberto Cassuto చెప్పాడు. ఈ సంఖ్యలకు ఆయన ప్రతిపాదించిన అర్థాలంకార అర్థములను జతపరిచి, ఆయన అన్నాడు “430 సంవత్సరాల కాలం, మరియు [12:40]లో లిఖించబడిన సంఖ్య ఇది.”[6] అయితే, ఇతర బైబిల్ వంశావళులలో వలె ఇక్కడ కూడా కొన్ని తరములు విడిచిపెట్టబడినవి అని ఊహించిన కొందరు అత్యంత సంప్రదాయిక వ్యాఖ్యానకర్తల ద్వారా ఈ సమస్య పరిష్కరించబడింది.[7] 1 దిన. కనిపించు వంశావళుల ఆధారంగా, “యాకోబు కుమారులకు మరియు మోషే తరమునకు మధ్య తొమ్మిది లేక పది తరములు ఉన్నాయి,” అని Gleason L. Archer,

Jr., గుర్తించాడు.[8] ఉదాహరణకు, 1 దిన. 7:22-27 యాకోబు మనవడైన ఎఫ్రాయీము మరియు మోషే సేవకుడైన యెహోషువ మధ్య పది తరములను చూపిస్తుంది.[9]

**వచనములు 21, 22.** అమ్రాముతో పాటు, కహాతు యొక్క మరొక ఇద్దరు కుమారులు, **ఇస్హారు** మరియు **ఉజ్జీయేలు**, వారి సంతతివారి ద్వారా గుర్తించబడ్డారు. ఇస్హారు కుమారులలో ఒకడు **కోరహు**, మరియు ఇతడు 24వ వచనములో మరలా ప్రస్తావించబడ్డాడు. కహాతు కుమారుడైన హెబ్రోను సంతతి వారి పేర్లు ఇవ్వబడలేదు.

**వచనము 23.** మోషేకు బదులుగా, అమ్రాము యొక్క జ్యేష్ఠ కుమారుడైన **అహరోనుపై** వంశావళి దృష్టిపెడుతుంది (7:7 చూడండి). అహరోను **అమ్మీనాదాబు కుమార్తెయు నయస్సోను సహోదరియునైన ఎలీషెబను పెండ్లిచేసికొనెను**. ఎలీషెబ కుటుంబం యూదా వంశమునకు చెందినది. ఆమె సోదరుడైన నయస్సోను అరణ్య సంచార సమయంలో ఒక ప్రాముఖ్యమైన నాయకుడు (సంఖ్యా. 1:7; 2:3; 7:12, 17; 10:14). అమ్మీనాదాబు మరియు నయస్సోను యొక్క పేర్లు రాజైన దావీదు యొక్క వంశావళిలోను (రూతు 4:20) మరియు యేసు క్రీస్తు వంశావళిలోను (మత్తయి 1:4) కనిపిస్తుంది.

అహరోను ఎలీషెబలకు నలుగురు కుమారులు జన్మించారు: **నాదాబు**, **అబీహు**, **ఎలియాజరు** మరియు **ఈతామారు**. వారి మొదటి ఇద్దరు కుమారులు, వారు దేవునికి అర్పించిన "వింత అగ్ని" వలన మరణము పొందిన వారిగా ప్రసిద్ధి చెందారు (లేవీయ. 10:1, 2). దీనికి భిన్నంగా, ఎలియాజరు మరియు ఈతామారు తమ దైవిక జీవితములతో గుర్తించబడ్డారు. అహరోను మరణం తరువాత అతని స్థానంలో ఎలియాజరు ప్రధాన యాజకుడైయ్యాడు (సంఖ్యా. 20:28; ద్వితీ. 10:6).

**వచనము 24.** అహరోను వంశావళికి అంతరాయం కలిగిస్తూ, **కోరహు** (6:21) వంశము వారిని గూర్చి ఇక్కడ ఇవ్వబడినది. అరణ్యములో మోషే అహరోనులపై తిరుగుబాటు చేసిన నాయకులలో కోరహు ఒకడు. కేవలం అహరోను మరియు అతని కుమారులు మాత్రమే యాజకులు కాగలరనే ఆలోచనను సవాల్ చేస్తూ, తన ప్రజలంతా దేవునికి పరిశుద్ధులని క్లెయిమ్ చేశాడు. అందునుబట్టి, దేవుడు కోరహు మరియు తిరుగుబాటు చేసిన ఇతరుల మీద తన ఉగ్రతను కురిపించగా కొందరిని భూమి మ్రింగివేసింది మరి కొందరు ఆకాశము నుండి వచ్చిన అగ్నికి ఆహుతి అయ్యారు (సంఖ్యా. 16:1-40).

**వచనము 25.** ఇప్పుడు ధ్యాస మరలా యాజక వంశమైన అహరోను వంశముపైకి వచ్చింది, అతని మూడవ **కుమారుడు ఎలియాజరు ఫీనెహాసుకు** తండ్రి అయ్యాడు. వారు చేసిన విగ్రహారాధన మరియు అనైతికత వలన దేవుడు ఇశ్రాయేలు మీదికి తెచ్చిన తెగులును ఆపుటకు ఉపయోగపడిన తన గొప్ప ఆసక్తి వలన అతడు జ్ఞాపకముంటాడు (సంఖ్యా. 25).

14వ వచనములో ప్రారంభమైన విధముగా వంశావళి ముగుస్తుంది: **వారి పితరుల కుటుంబముల మూలపురుషులు ఎవరనగా**. అయితే, **లేవీయకాండముయులను** గూర్చిన ప్రస్తావన ఈ రచన యొక్క ఉద్దేశము యాజక గోత్రమును ఎత్తి చూపుట అని సూచిస్తుంది.

**వచనములు 26, 27.** ఈ వంశావళి అహరోను మరియు మోషే యొక్క వంశావళిని గూర్చినది అను సత్యం ఈ వచనాలలో చూపబడినది. రచయిత ఇక్కడ పునరావృత రూపమును ఉపయోగించుట ఒక మెలికను సృష్టిస్తుంది:

A1: **అహరోను మోషేలు వీరే**

B1: **ఇశ్రాయేలీయులను వారి సేనల చొప్పున ఐగుప్తుదేశములోనుండి వెలుపలికి రప్పించుడని యెహోవా ఆజ్ఞాపించిన**

C: **ఐగుప్తు రాజైన ఫరోతో మాటలాడినవారు వీరు;**

B2: **ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి వెలుపలికి రప్పించ వలెనని**

A2: **ఆ మోషే అహరోనులు వీరే.**

ఈ నిర్మాణము వంశావళిలో ఉన్న అహరోనుతో ఆరంభమవుతుంది మరియు ముగుస్తుంది.

## ఫరోతో మాటలాడమని దేవుడు మోషేకు ఇచ్చిన ఆజ్ఞ (6:28-30)

**[28]ఐగుప్తుదేశములో యెహోవా మోషేతో మాటలాడిన దినమున [29]యెహోవా నేను యెహోవాను; నేను నీతో చెప్పునది యావత్తు నీవు ఐగుప్తు రాజైన ఫరోతో పలుకుమని మోషేతో చెప్పగా [30]మోషే చిత్తగించుము; నేను మాట మాంద్యము గలవాడను, ఫరో నా మాట యెట్లు వినునని యెహోవా సన్నిధిని పలికెను.**

**వచనములు 28-30.** వంశావళి తరువాత వెంటనే ఉన్న వచనములు ఒక ప్రశ్నకు దారి తీస్తాయి: ఈ సందర్భంలో **యెహోవా మోషేతో** ఎప్పుడు [మాట్లాడాడు]? ఇక్కడ మరొక సారి పునరావృత్తమగుట సమస్య; 6:28-30 అవే పదములను ఉపయోగిస్తూ 6:10-12లో ఉన్న ఆలోచనలను పునరావృత్తం చేస్తుంది. 6:28-30లో, రచయిత అదే సన్నివేశమును గూర్చి మాట్లాడుతున్నాడా లేక 6:10-12లో మాట్లాడిన దాని కంటే వేరే సన్నివేశమును గూర్చి మాట్లాడుతున్నాడా? అతడు ఒకవేళ అదే సన్నివేశమును గూర్చి మాట్లాడుతున్నట్లైతే, అదే సమాచారమును అవే మాటలలో పునరావృతం చెయ్యవలసిన అవసరం ఉంది అని ఆయన ఎందుకు అనుకున్నాడు?

ఈ మాటలు విమోచన కథనములో నూతన అధ్యాయము యొక్క ఆరంభముగా చూచుట 6:28-30ను గ్రహించుటకు ఉత్తమమైన మార్గం. మునుపటి అధ్యాయములో 4:27-6:13 ఉన్నాయి, మరియు ఈ వాక్య భాగమును ఆరంభము నుండి అంతము వరకు ఒకే ఆసక్తి గల కథగా చదవవచ్చు. ఈ కథ మోషేకు ఇవ్వబడిన పనిలో ఎదుర్కొన్న వైఫల్యమును తెలియజేస్తుంది, కాని అది అర్థమవుతుంది. తరువాత, ఈ కథ యొక్క రెండు భాగముల మధ్య విభజన రేకగా, 6:14-27లో ఉన్న వంశావళి ఉంది. ఈ క్రొత్త భాగము 6:28తో ఆరంభమై 12:51 వరకు కొనసాగుతుంది; దానిలో విమోచన కొరకు చేసిన రెండవ ప్రయత్నం ఎలా సఫలమైయ్యిందో రచయిత చెబుతున్నాడు.

Walter C. Kaiser, Jr., ఇలా అన్నాడు, "చాలా మంది ఈ భాగమును [6:14-27] కథనములో 'అంతరాయంగా' భావిస్తారు. 1:1-6:12లో సిద్ధపాటు జరిగింది, మరియు ఇప్పుడు అసలు కార్యం ఆరంభమైయ్యింది."[10]

దేవుడు తనతో **ఐగుప్తులో** మాట్లాడాడని (సీనాయి యొద్ద కూడా ఆయన మాట్లాడెను అను విషయమును తిరస్కరించకుండా) మోషే 28వ వచనములో సూచిస్తున్నాడు మరియు [ఆ] **దినమున** దేవుని కొరకు ఫరోతో మాట్లాడుటకు మోషేకు హెచ్చరికలు ఇచ్చాడని ఆయన చెప్పాడు స్పష్టంగా, 6:10-13 మరియు 6:28-30 అదే సందర్భమును సంబోధిస్తుంది.[11] ఈ కథనము 13వ వచనములో ముగించబడు కథకు మంచి ముగింపును మరియు 28వ వచనములో ఆరంభమయ్యే కథకు తగిన ఆరంభమును ఇస్తుంది.

12వ వచనములో వలెనే, నేను **మాట మాంద్యము గలవాడను** (עֲרַל שְׂפָתָיִם, *'ªral śᵉpathayim*) అని మోషే చెప్పిన మాటను మరొక సారి జ్ఞాపకం చేస్తుంది, మరియు ఈ మాటను అక్షరార్థంగా "సున్నతిలేని పెదవులు" అని అనువదించవచ్చు (KJV; NKJV). ఈ భావన "మాట్లాడుటలో నైపుణ్యం లేకపోవుటను" లేక మరొక సమాన విషయమును తెలుపు జాతీయంగా ఉంది. NRSVలో "మాట్లాడుట రానివాడు" అని మరియు NIVలో "తడబడు పెదవులు" అని ఉంది. "సున్నతిలేని చెవులు మరియు హృదయం" "వినకుండా గ్రహించకుండా ఉండు చెవులను మరియు హృదయాలను" సంబోధిస్తున్నట్లు "సున్నతిలేని పెదవులు" "ఒక పని చేయుటకు కావలసిన మాటలను మాట్లాడుటకు కావలసిన శక్తి మరియు స్థాయి లేని పెదవులను" సంబోధించవచ్చు.[12] ఈ రూపకాలంకారములో ఉన్న ఆలోచన ఏమనగా, "సున్నతి లేకుండా ఉండుట" అంటే తక్కువగాను లేక అయోగ్యంగాను లేక అపవిత్రంగాను ఉండుట - అంతగా దీవించబడని "సున్నతిలేనివారికి" (మిగిలినవారంతా) భిన్నంగా, ముఖ్యంగా పిలువబడి దీవించబడిన "సున్నతిపొందినవారిగా" తమను గూర్చి తాము ఇశ్రాయేలీయులు కలిగియున్న ఆలోచనను ప్రతిబింబిస్తుంది. మోషే యొక్క సమస్యలకు దేవుడు పరిష్కారములను ఇచ్చాడు; వాస్తవానికి, అది దేవుడు ఇంతకు మునుపు ఇచ్చిన పరిష్కారమే (4:14-16).

## అన్వయము

### నిరుత్సాహమును ఎదుర్కొనుట (అధ్యా. 6)

మోషే నిరుత్సాహపడ్డాడని కాని దేవుని నాయకులు అందరు చేయవలసిన పనిని చేశాడని Warren W. Wiersbe గుర్తించాడు: మోషే తన సమస్యలను దేవుని యొద్దకు తీసుకొని వెళ్లాడు. "సంఘర్షణను ఎదుర్కొనుచున్న తన సేవకుని దేవుడు ఎలా ప్రోత్సహించాడు?" అని Wiersbe అడుగుతూ, ఆ ప్రశ్నకు నాలుగు ప్రతిపాదనల ద్వారా జవాబిచ్చాడు. (1) "దేవుడు ఆయనతో మాట్లాడి ఆయనకు గొప్ప వాగ్దానములు ఇచ్చాడు" (6:1-8). (2) "దేవుడు . . . తన నిబంధన పేరు 'యెహోవా'ను మోషేకు

జ్ఞాపకం చేస్తాడు" (6:3). (3) ఆయన ప్రజల యొక్క భారములను గ్రహిస్తున్నానని మరియు వారి కొరకు పని చేస్తున్నానని దేవుడు మోషేకు నిశ్చయతను ఇచ్చాడు (6:5; 2:24 చూడండి). (4) "ఫరోతో మరలా మాట్లాడమని దేవుడు మోషేను ఆజ్ఞాపించాడు" (6:9-13). తరువాత ఇవ్వబడిన వంశావళి "అనుకోకుండా కలిగినది కాదని, మోషే అహరోనులను తమ ఐగుప్తు పరిచర్య నిమిత్తం దేవుడు సిద్ధపరచడాని పాఠకులమైన మనకు దేవుడు జ్ఞాపకం చేయు ఒక విధానమని"[13] అయన ప్రకటించాడు.

## దేవునిచే బలపరచబడుట (అధ్యా. 6)

5వ అధ్యాయములో వివరించబడిన ప్రతిఘటన తరువాత మోషేకు ఖచ్చితముగా బలము కావాలి. "దైవజనుడు" ఈ క్రిందివాటి ద్వారా బలపరచబడతాడని Wilbur Fields చూపించాడు: (1) దేవుని పేరు (6:2, 3, 6, 29); (2) దేవుని వాగ్దానములు (6:1, 6-8); (3) దేవుని నిబంధన (6:4, 5); (4) దేవుని ఆజ్ఞ (6:10-13, 28, 29); మరియు (5) గత ఉదాహరణలు (కుటుంబ అనుబంధములు) (6:14-27).[14]

## దేవుడు నిరుత్సాహముతో ఎలా వ్యావహరిస్తాడు (6:1-13)

నిర్గమకాండము 6వ అధ్యాయము మోషే నిరుత్సాహముగా ఉన్నట్లు చూపిస్తుంది. దేవుడు చెయ్యమన్న పనిని అతడు చేశాడు. తన ప్రజల కొరకు అతడు చేయగలిగినది అంతా చేశాడు. ఐగుప్తు బానిసత్వము నుండి ఇశ్రాయేలును విడిపించుటకు అతడు ప్రయత్నించాడు కాని అతని ప్రయత్నాలు ఏవి సఫలం కాలేదు. ఫరో అతనిని తిరస్కరించాడు, అతని దేవుని హేళన చేశాడు, మరియు ఆతడు చేసిన విజ్ఞాపనను వ్యతిరేకించాడు. అంతేగాక, ఫరో ఇశ్రాయేలీయుల జీవితాలను మరింత కఠినం చేశాడు. ఇందువలన, ఒకప్పుడు మోషేను ఆహ్వానించిన ఇశ్రాయేలీయులు (4:29-31) ఇప్పుడు అతనికి ఎదురుతిరిగారు (5:19-21). ఇశ్రాయేలు విమోచన కొరకు మోషే కలిగియున్న ఆశలు ఆవిరైపోయాయి. "వీటన్నిటి మధ్యలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? మా ప్రయత్నాలను సఫలపరచుటకు మాతో ఉంటానని ఆయన వాగ్దానం చెయ్యలేదా? ఆ వాగ్దానాలకు ఏమైయ్యింది?" అని అతడు ఆలోచించియుండవచ్చు. కాబట్టి, మోషే దేవునికి ఫిర్యాదు చేశాడు (5:22, 23).

నీవు చేయుచున్న ప్రతిది - నీవు దేవుని కొరకు చెయ్యాలని ప్రయత్నిస్తున్న పని కూడా - విఫలమవుతుందని నీకెప్పుడైనా అనిపించిందా? అట్టి పరిస్థితిలో నీవు ఏమి చెయ్యాలి? నీవు మోషే చేసినదానిని చెయ్యాలి: అతడు ఫిర్యాదు చేసినప్పటికీ, దేవుని యొద్దకు తన సమస్యను తీసుకొనివెళ్లుటలో అతడు సరైన నిర్ణయం తీసుకున్నాడు. అప్పుడు దేవుడు చేసిన దాని వైపు కథ మళ్లుతుంది. దేవుడు మోషే కొరకు చేసిన దానిని ఆలోచన చేస్తూ, మన సొంత పరిస్థితుల కొరకు కూడా ఆదరణను పొందవచ్చు. దేవుడు మోషే కొరకు చేసినదానిని గూర్చి ఆలోచన చేస్తూ, దేవుడు నిరుత్సాహముతో ఎలా వ్యవహరిస్తాడో చూద్దాం.

*దేవుడు మోషేను గద్దించలేదు.* మోషే దేవునికి ఫిర్యాదు చేశాడు. అయితే, దేవుని

దృష్టిలో, అతని ఫిర్యాదు గద్దింపుకు యోగ్యమైనది కాదు. కొన్ని సార్లు దేవుని యొద్దకు వెళ్లుటకు మనం చాలా భయపడుతుంటాం. మనం మన హృదయాలను దేవునితో పంచుకొనుటకు ఇష్టపడాలి, మన లోతైన ఆలోచనలను ఆయనతో పంచుకోవాలి. మన ప్రార్థనలు ఎంత సూటిగా మరియు ఎంత హృదయపూర్వకముగా ఉంటే, అవి అంత ప్రభావవంతముగా ఉంటాయి.

*దేవుడు మోషేను ప్రోత్సహించాడు.* అతడు చేస్తున్న పని తుదకు సఫలమవుతుంది అని మొదటిగా దేవుడు మోషేకు నిశ్చయతను ఇచ్చాడు (6:1). రెండవదిగా, తనను గూర్చి మరింత ప్రత్యక్షతను ఇచ్చుట ద్వారా దేవుడు మోషేను ప్రోత్సహించాడు (6:2-4). ఆయన తన పితరుల దేవుడైన "యెహోవా"ను అని దేవుడు మోషేకు జ్ఞాపకం చేశాడు. మూడవదిగా, తన ప్రజల పట్ల ఆయనకున్న ఉద్దేశమును మోషేతో చెబుతూ మరియు ఆయన వారికి చేసిన వాగ్దానములను పునరావృత్తం చేస్తూ దేవుడు మోషేను ప్రోత్సహించాడు (6:5-8).

మనం నిరుత్సాహపడినప్పుడు, ఈ సత్యాలను మనం జ్ఞాపకముంచుకోవాలి: (1) మనం కొన్ని తాత్కాలిక మరియు తత్కాల వైఫల్యాలు ఎదుర్కొన్నప్పటికీ, తుదకు, మనం దేవునికి నమ్మకంగా ఉంటే, శాశ్వతమైన నిత్యమైన విజయం మనదవుతుంది. (2) దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు మరియు మన పట్ల వ్యక్తిగత ఆసక్తి కలిగియున్నాడు. ఆయన స్వభావంలో అనగా - ఆయన ప్రేమ, ఆయన దయ, ఆయన శక్తి, మరియు ఆయన బలములో మనం ధైర్యం తెచ్చుకోవాలి. (3) దేవుడు మనతో ఉంటానని వాగ్దానం చేశాడు. ఇశ్రాయేలీయుల వలె మనము కూడా ఆయన నిబంధనా జనులము, మరియు మనం ఆయన వాగ్దానాలపై ఆధారపడవచ్చు. ఆయన మన యొద్ద నుండి ఆశించుచున్న ప్రతిదీ నిజముగా సాధించుటకు ఆయన మనలను బలపరుస్తాడు (ఎఫెసీ. 3:20; ఫిలిప్పీ. 4:13).

*దేవుడు మోషేకు మరలా ఆజ్ఞ ఇచ్చుట.* మోషే ఇశ్రాయేలుకు శుభవార్తను తెచ్చాడు: దేవుడు తన ప్రజలను విడిచిపెట్టలేదు లేక మర్చిపోనులేదు. ఆయన వారిని విమోచిస్తాడు. అయితే, నిస్సహాయ స్థితిలో ఉన్న ఇశ్రాయేలీయులు వినుటకు నిరాకరించారు. అది మోషే యొక్క సొంత నిరుత్సాహమును ఇంకా బలపరచియుండవచ్చు. దేవుడు మోషేకు ఇచ్చిన ప్రత్యుత్తరము, "నేను నిన్ను ముందుగా పిలిచిన పనినే చేయుము" (6:10, 11 చూడండి). మోషేకు ఎలా అనిపించినప్పటికీ, అతడు తన పనిని చేయవలసియుంది.

నిరుత్సాహ సమయములు మన జీవితాలలో కలిగినప్పుడు, మనం ఏమి చెయ్యాలి? మనం ఆ పనిని విడిచిపెట్టకూడాదు! మనకు ఇవ్వబడిన ఆజ్ఞను మనం కొనసాగించాలి, మహా ఆజ్ఞను, దేవుని చిత్తమును నెరవేర్చుటకు మనం చేయగలిగినదంతా చెయ్యాలి.

*దేవుడు మోషే యొక్క అవసరతను తీర్చాడు.* మోషే తన నిరుత్సాహములో ఆ పని చేయుటకు అతడు తగినవాడు కాదని తలంచాడు; స్పష్టంగా తన పురాతన న్యూనత భావనలు మరలా తిరిగి వచ్చాయి (6:12; 4:10 చూడండి). మరలా, దేవుడు మోషేను గద్దించలేదు. కాని, ఆయన మోషే అవసరతను తీర్చి ఆయనకు ఇవ్వబడిన

పిలుపును జ్ఞాపకం చేశాడు (6:13). అదే విధంగా, దేవుడు మన బలహీనతలను, నిజమైనవైనా లేక మన ఊహలైనా, సరిచేస్తాడు. మన వైపు ఎవరున్నారో మనం కేవలం జ్ఞాపకం చేసుకోవాలి అంతే. "దేవుడు మన పక్షమున ఉండగా, మనకు విరోధి ఎవడు?" (రోమా. 8:31; KJV).

మీ వైఫల్యాల వలన లేక ఇతరులు మీతో వ్యవహరించు విధానం వలన మీకు ఎప్పుడైనా నిరుత్సాహం కలుగుతుందా? మీకు కలుగుతున్నట్లైతే, మీరు మంచి సహవాసంలో ఉన్నారు - ఉదాహరణకు మోషే మరియు ఏలీయా యొక్క సహవాసం. మీరు నిరుత్సాహపడినప్పుడు మీరు ఏమి చెయ్యాలి? (1) దేవుని వైపు తిరగండి. ఆయనకు మీ సమస్యలు చెప్పి, ఆ విషయమును ఆయన చేతులలో విడిచిపెట్టండి. (2) ఆయన మీకిచ్చిన ఆజ్ఞను నెరవేర్చండి. "మనము మేలుచేయుటయందు విసుకక యుందుము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంట కోతుము" (గలతీ. 6:9).

## దేవుని పేర్లు (6:2, 3)

పాత నిబంధనలో దేవుని పేర్లకు గొప్ప అర్థము మరియు ప్రాముఖ్యత ఉంది. వాటిలో మూడు పేర్లు ఈ వాక్యభాగములో ఇవ్వబడినవి: (1) "యెహోవా" (*YHWH*), (2) "దేవుడు" (*'Elohim*), మరియు (3) "సర్వశక్తిగల దేవుడు" (*'El Shadday*). మరికొన్ని పేర్లు ఇతర వాక్యభాగములలో కనిపిస్తాయి. వాటిలో కొన్ని *'Adon* (or *'Adonay*), మరియు దీని అర్థం "దేవుడు," మరియు *'El 'Elyon*, "సర్వోన్నతుడైన దేవుడు" అని అనువదించబడింది.[15]

## దేవుని వాగ్దానాలు (6:6-8)

ఐగుప్తులో ఉన్న భారముల నుండి విమోచన, బంధకము నుండి విడుదల, విమోచన, దేవుని ప్రజలయ్యే అవకాశం, మరియు వాగ్దాన దేశములోనికి ప్రవేశమును దేవుడు వాగ్దానం చేశాడు. ఈ వాగ్దానములు దేవుడు నేడు మానవులతో చేస్తున్న వాగ్దానములను పోలియున్నాయి (మత్తయి 11:28; యోహా. 8:32; 14:3; గలతీ. 3:26, 27 చూడండి).

## ప్రజలు శుభవార్తను ఎందుకు వినరు (6:9)

మోషే ప్రజల యొద్దకు శుభవార్తను తెచ్చాడుగాని, వారు "మనోవ్యాకులమును బట్టియు కఠిన దాసత్వమును బట్టియు" అతని మాటలు వినలేదు. కొందరు నేడు కూడా మనోవ్యాకులములో మరియు దాసత్వములో ఉన్నారు కాబట్టి సువార్త సందేశమును వినరు. (ప్రసంగీకుడు లేక బోధకుడు బైబిల్ లో ఇవ్వబడిన కారణముల ద్వారా లేక సులువుగా అర్థమైయ్యే విధంగా సువార్త వినని ప్రజలను గూర్చి ఉదాహరణలు ఇవ్వవచ్చు. ఉదాహరణకు, అపొ. 12:12-16ను చూడండి.)

## దేవుని పిల్లలు (6:14-27)

పురాతన దినములలో, పుత్రత్వానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడేది. నిర్గమకాండము 6లో ఇవ్వబడిన మోషే మరియు అహరోనుల వంశావళిలో ఇది రుజువవుతుంది. వారు ఎవరో ఒక గొప్పవారి వారసులమని కనుగొనాలనే ఆశతో, నేడు చాలా మంది తమ వంశావళులను కనుగొనుటలో ఆసక్తి చూపుతున్నారు. మన పితరులు ఎవరు అను దాని కంటే మనం దేవుని పిల్లలము అను సత్యం మరింత ప్రాముఖ్యమైనది. ఆయన మన తండ్రి, మరియు మనం ఆయన కుటుంబములో ఉన్నాము (1 యోహా. 3:1, 2 చూడండి).

---

సూచనలు

[1]J. Philip Hyatt, *Exodus*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 93. [2]Karl Budde, *Religion of Israel to the Exile*, American Lectures on the History of Religions, 4th Series, 1898-1899 (New York: G. P. Putnam's Sons, 1899), 19. [3]Ronald F. Youngblood, *Exodus*, Everyman's Bible Commentary (Chicago: Moody Bible Institute, 1983), 42. [4]ఆదికాండములో కూడా, జననవృత్తాంతాలు కొన్నిసార్లు రెండు కథనాలను వేరు చేస్తుంది లేదా ఒక కథనమును రెండుగా చేస్తుంది. ఉదాహరణకు, ఆది. 36లో ఏశావు యొక్క జననవృత్తాంతము ఇస్సాకు కథకు (ఇది ఎక్కువగా యాకోబు కథ) మరియు యాకోబు కథకు (ఇది మొదటగా యాకోబు కుమారులు, ముఖ్యముగా యోసేపును గూర్చిన కథ) మధ్య చేర్చబడింది. [5]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 83-84. [6]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 87. [7]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 87; Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 149-50; Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 177. [8]Gleason L. Archer, Jr., *Encyclopedia of Bible Difficulties* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1982), 111. [9]Ibid., 111-12. [10]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 344.

[11]Enns, 176. [12]Fields, 147. లేవీయకాండముయకాండము 26:41 "సున్నతిచేయబడని హృదయాలు" (యెహే. 44:7, 9 చూడండి) అను పద సమూహమును ఉపయోగిస్తుంది, మరియు యిర్మీ. 6:10 (KJV) సున్నతి చేయబడని చెవులను గూర్చి మాట్లాడుతుంది. 4:10లో మోషే వివిధ పదాలతో బాగా మాట్లాడడంలో తన అసమర్థతను గూర్చి వివరించాడు. [13]Warren W. Wiersbe, *Be Delivered* (Colorado Springs, Colo.: Victor, 1998), 25-27. [14]Fields, 140. [15]ఈ పేర్లు J. Alec Motyer, "The Names of God," in *Eerdmans' Handbook to the Bible*, ed. David Alexander and Pat Alexander (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 157-58లో వివరించబడ్డాయి. అనేక బైబిల్ నిఘంటువులు దేవునికి ఉపయోగించబడిన వివిధ పేర్లను వివరిస్తాయి.